క్లుప్తంగా

హెచ్‌ఎంకు ఘన సత్కారం



హెచ్‌ఎం తిరుమలరావును సత్కరిస్తున్న రామరాజు

కొత్తూరు: మండలంలోని కడుము జెడ్పీహెచ్ ఎస్ హెచ్‌ఎం గొర్లె తిరుమలరావును పాతపట్నానికి చెందిన రామరాజు చారటబుల్ ట్రస్టు చైర్మన్ రామరాజు గురువారం సత్కరించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో 574 మార్కులను కిల్లారి దీప్షికశ్రీ సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని రామరాజు అన్నారు. పాఠశాలలో 11 మంది విద్యార్థులకు 500 మార్కులకు పైబడి వచ్చాయన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదుమ తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో 24 నామినేషన్లు

పాతపట్నం: పాతపట్నం అసెంబ్లీకి నామినేషన్ల ప్రక్రియ గురువారంతో ముగిసింది. ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించారు. చివరి రోజు ఎనిమిది నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారి ఎం.అప్పారావు తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి శాంతి రెడ్డి (నాలుగు సెట్లు), వైఎస్సార్‌సీపీ నుంచి శ్రావణ్ రెడ్డి (రెండు సెట్లు) టీడీపీ నుంచి మామిడి గోవిందరావు (నాలుగు సెట్లు), టీడీపీ నుంచి మామిడి సుధీష్ణ (రెండు సెట్లు), కాంగ్రెస్ పార్టీ నుంచి వెంకటరావు కొప్పురౌతు, బీఎస్పీ నుంచి బొడ్డెపల్లి కృష్ణారావు(రెండు సెట్లు), జై భారత్ నేషనల్ పార్టీ నుంచి గొల్ల తిరుపతిరావు (రెండు సెట్లు), జీడీ పార్టీ నుంచి జన్ని సంజీవరావు, స్వతంత్ర అభ్యర్థులుగా రాజాన మోహన్‌రావు (రెండు సెట్లు), కొయ్యాన గోవిందరావు, బగ్గు కృష్ణ, అసపన్న శంకరరావు, రెడ్డి శాంతమ్మ పేరుతో నామినేషన్ పత్రాలు అందాయని ఆర్వో తెలిపారు.

గ్యాస్ సిలిండర్ వితరణ

పాతపట్నం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా ఉన్న సత్యసాయి నిత్య అన్నపూర్ణ సేవా పథకానికి పాతపట్నం మండల కేంద్రానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పి.రామరాజు గ్యాస్ సిలిండర్, భజన తాళాలు వితరణగా అందజేశారు. వీటిని గురువారం సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీసత్యసాయి సేవ సమితి కన్వీనర్ ఎస్.శ్రీనువాసరావుకు అందించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ నిత్య అన్నపూర్ణ పథకంతో నిరుపేదలకు అన్నం అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కె.వి.రమణ, బి.సత్యనారాయణ, ఎం.రామారావు, అనంత కృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి



లింగాల ఉగాది(ఫైల్)

కొత్తూరు: మండలంలోని గూనభద్ర గ్రామం ఏబీ రోడ్డులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన లింగాల ఉగాది (85) గురువారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూనభద్ర ఏబీ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న ఉగాదిని కొత్తూరు నుంచి మెట్టూరు వైపు బైక్‌పై వస్తున్న సింహాద్రి వెనుక నుంచి బలంగా ఢీకొన్నాడు. రోడ్డుపై పడిపోయిన ఉగాదిని వెంటనే 108 ద్వారా శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. రిమ్స్‌లో వైద్యం పొందుతూ మృతి చెందారు. మృతుడికి ఇద్దరు కుమారులు మిన్నారావు, ఆపీస్‌రావు ఉన్నారు. భార్య అమ్మన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ ఎం.ఎ.అహమ్మద్ తెలిపారు.

తనిఖీలు మరింత కట్టుదిట్టం



హిరమండలంలో వాహన తనిఖీ చేస్తున్న పోలీసులు

హిరమండలం: నామినేషన్ల తర్వాత ఎన్నికల్లో నగదు ప్రభావం అధికంగా ఉంటుంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు కొన్ని పార్టీలు నగదు పంపిణీ చేస్తాయి. దీంతో నిధులు సమకూర్చుకోని వాటిని పల్లెలకు పంపిణీ చేస్తాయి. దీంతో నామినేషన్ తర్వాత పోలీసులు మరింత కట్టుదిట్టంగా చెక్‌పోస్టుల్లో తనిఖీలు నిర్వహిస్తారు. అనుమానిత వ్యక్తులు, వాహనాలను స్పెషల్ స్క్వాడ్‌లు కూడా ఆపి తనిఖీలు చేస్తాయి. ఇందుకోసం అన్ని మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటయ్యాయి. వాహనాలను, బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాలకు సంబంధం లేకుండా ఎక్కువ మొత్తంలో నగదును తీసుకువెళ్లేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. నగదు ఎక్కడ నుంచి ఎక్కడకు తీసుకెళ్తున్నారు, నగదు ఎక్కడనుంచి అందింది, ఏ అవసరాల రీత్యా తీసుకెళ్తున్నారో ఆధారాలు చూపించాలి. ఆధారాలపై పోలీసులు సంతృప్తి చెందకపోతే నగదును సీజ్ చేసి, ఐటీ అధికారులకు అందజేస్తారు. బ్యాంకు ఖాతాల లావాదీలపైనా ప్రత్యేక నిఘా ఉంచారు. అధిక మొత్తంలో నగదు బదిలీ జరిగితే కచ్చితంగా ఇద్దరి పాన్‌కార్డు నెంబర్లు, అకౌంట్ నంబర్, బ్రాంచ్‌పేరు, ఏరియా తదితర వివరాలు బ్యాంకులో సమర్పించాలి.



బూర్జ: కోనంపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



కొత్తూరు: దాశరథిపురం కాలనీలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



ఆమదాలవలస రూరల్: కొరపాంలో ప్రచారం చేస్తున్న తమ్మినేని శ్రీరామ్మూర్తి, బెండి గోవిందరావు

సీఎం జగన్‌తోనే సంక్షేమ రాజ్యం

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- ఆమదాలవలస, పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థులు తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి
- గ్రామాల్లో జోరుగా ప్రచారం



కొత్తూరు: దాశరథిపురంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి హారతి ఇస్తున్న మహిళ

బూర్జ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కొల్లివలసలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ఐదేళ్ల మన కోసం బటన్ నొక్కిన సీఎం జగన్‌కు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఆయన విజయానికి తోడ్పాటు అందించాలన్నారు. ఉప్పినివలస పంచాయతీ కోనంపేటలో ఉపాధి వేతనదారులను కలిసి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు, ఏపీ టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మాజీ ఏఎంసీ చైర్మన్, మండల సచివాలయ కో ఆర్డినేటర్ గుమ్మడి రాంబాబు, స్థానిక సర్పంచ్ జీడి వేణు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో..

పొందూరు: రాష్ట్రంలో సుపరిపాలన మరళా రావాలంటే వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రజలను కోరారు. కృష్ణాపురంలో ఎన్నికల ప్రచారాన్ని చేశారు. సీఎం జగన్ సహకారంతో ఆమదాలవలస నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఓటర్లకు కరపత్రాలు అందజేసి, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీ గ్రామంలో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు లోలుగు కాంతారావు, పార్టీ మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు కొంచాడ రమణమూర్తి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు జైప్రతాప్‌కుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, గార వెంకటరమణ, ఉమాకుమారి, పప్పల రాధాకృష్ణ, కూన రమణమ్మ, గుడ్ల మోహన్, వండాన సూరపునాయుడు, అనకాపల్లి చిన్న తదితరులు పాల్గొన్నారు.

దాశరథిపురంలో..

కొత్తూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని దాశరథిపురం, దాశరథిపురం కాలనీతోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు ఎన్ని విమర్శలు చేసినా.. సీఎం జగన్ పేదలు బాగుపడాలన్న ఆశయంతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రి, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న తమ్మినేని సీతారాంను అత్యధిక మెజార్టీలో గెలిపించాలని మండల ప్రత్యేకాహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు కోరారు. మండలంలో కొరపాం గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల సమయంలో టీడీపీ నేతలు చెప్పే మాయమాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గురుగుబెల్లి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చేపాన కృష్ణ, ఎన్ని రామచంద్రారావు, తిర్లంగి రామారావు, చిలకలపల్లి సురేష్, మొండేటి కూర్మారావు, చల్లా సింహాచలం, బమ్మిడి అచ్యుతరావు, బగ్గు కుమార్, గురుగుబెల్లి నీలారావు, బెండి గాంధీ తదితరులు పాల్గొన్నారు.



బూర్జ: కొల్లివలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి, సంక్షేమం

హిరమండలం: అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓం శ్రీకృష్ణ కోరారు. హిరమండలంలోని మైత్రికాలనీ, పెద్దకోరాడ, అంబేడ్కర్ నగర్ కాలనీలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు ఆత్మీయంగా స్వాగతం పలికారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులను వివరించారు. పాతపట్నం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మీసాల వెంకటరామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు ఏపీ సురేష్, డైరెక్టర్ అల్లు శంకర్‌రావు, ఉప సర్పంచ్ బాలరాజు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు విష్ణుప్రసాద్ పండా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

బూర్జ అర్హులందరికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు అన్నారు. మండలంలోని ఏపీపేట పంచాయతీ పరిధిలోని బూర్జ మానుగూడ, గోపిదేవిపేట, పీఎల్ దేవిపేట, సోమిదివలస, నరేంద్రపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థిగా స్పీకర్ తమ్మినేని సీతారాంను, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



హిరమండలం: ఎన్నికల ప్రచారం చేస్తున్న రెడ్డి ఓం శ్రీకృష్ణ, నాయకులు



పొందూరు: కృష్ణాపురంలో గడప గడపకు ఎన్నికల ప్రచారాన్ని చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



బూర్జ: నరేంద్రపురంలోప్రచారం నిర్వహిస్తున్న మండల నాయకులు

వైఎస్సార్‌సీపీలో 75 కుటుంబాల చేరిక



పార్టీలో చేరిన వారికి కండవాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు: మండలంలోని దాశరథిపురం గ్రామస్తులు వైఎస్సార్‌సీపీకి జై కొట్టారు. గ్రామంలోని సుమారు 75 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో గురువారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి సమక్షంలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఎమ్మెల్యే ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో గురండి పంచాయతీ మాజీ సర్పంచ్ పారిశెల్లి బైయ్యన్న, యర్లంకి బైయ్యన్న, పారిశెల్లి ఢిల్లేశ్వరరావు, బజ్జి మోహన్‌రావు, గేదెల తవిటి నాయుడు, నార అప్పలనాయుడు, యర్లంకి గణపతి, పారిశెల్లి గోవిందరావు, మజ్జి శ్రీశైలం, నిలురోతు బలరాం, సాయిరాం, గేదెల రాజు, ఇప్పై కురమయ్య, కృష్ణారావు తదితరులున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలతోపాటు ఎమ్మెల్యే రెడ్డి పాతపట్నం నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నందున వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణను నమ్మి మోసపోయామన్నారు. టీడీపీని కాదని కలమటతోనే తామంతా ఉన్నామన్నారు. అయితే కలమటను టీడీపీ అధినేత చంద్రబాబు ప్రలోభాలకు గురిచేశారన్నారు. దీంతో కలమట తలొగ్గి తమను నట్టేట ముంచారన్నారు. కలమట ఎప్పుడూ స్వార్థ రాజకీయాలే చేశారు తప్ప.. ఆయన వెంట ఉన్న కేడర్‌ను పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సవర సావిత్రి, పార్టీ మండల అధ్యక్షుడు సారిపల్లి ప్రసారావు, పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నందకుమార్, ఏఎంసీ మాజీ చైర్మన్ గోగుల వరప్రసాదరావునాయుడు, కొత్తూరు సర్పంచ్ పడాల లక్ష్మణరావు, గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, కలమట రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు పీఏసీఎస్ డైరెక్టర్ కుంచాల నూకరాజు, మండల పరిషత్ ప్రత్యే ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్, గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు, పంకజ్ దాస్, వనము లక్ష్మీనారాయణ, సవర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యయాలను సక్రమంగా నమోదు చేయాలి

- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు నవీన్ కుమార్ సోనీ



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు నవీన్ కుమార్ సోనీ

పాతపట్నం: ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వహించాలని, అభ్యర్థుల ఖర్చులు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు నవీన్ కుమార్ సోనీ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ ప్రక్రియను ఆర్వో ఎం.అప్పారావును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నియమాలు తెలుసుకోవాలన్నారు.

అభ్యర్థుల కార్యక్రమాలు తెలుసుకుని వారి ఖాతాలో వ్యయాలను నమోదు చేయాలన్నారు. అనంతరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్‌ను పరిశీలించారు. పక్కాగా వాహన తనిఖీలు చేపట్టాలన్నారు. ఏఆర్వో ప్రసాదరావు, డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ నల్లి సాయి, ఎస్‌ఐ మహమ్మద్ యాసీన్ ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



హిరమండలం: శ్రావ్యను సన్మానిస్తున్న జయప్రకాష్, తదితరులు

హిరమండలం: పదో తరగతి ఫలితాల్లో హిరమండలం కేజీబీవీ పాఠశాల జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా సర్వశిక్ష అభియాన్ ఏపీసీ డాక్టర్ ఆర్.జయప్రకాష్ అన్నారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో హిరమండలం కేజీబీవీ విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారు. వి.శ్రావ్య (583) అత్యుత్తమ మార్కులు సాధించింది. కేజీబీవీ పాఠశాలల్లో హిరమండలం మొదటి స్థానంలో నిలవడంతో జిల్లా ఎస్ఎస్ఏ కార్యాలయంలో విద్యార్థిని, తల్లిదండ్రులను గురువారం సత్కారించారు. కేజీబీవీ ప్రత్యేక అధికారి ఎస్.కృష్ణవేణిని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఓ మాట్లాడుతూ శ్రావ్యది భగీరధపురం. ఆమె తల్లిదండ్రులు వంజరాపు రాంబాబు, దమయంతి రోజువారీ కూలీలు. శ్రావ్య సోదరి భవ్య కూడా కేజీబీవీలోనే చదువుకొని అత్యుత్తమ మార్కులు సాధించింది. ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. శ్రావ్య కూడా ట్రిపుల్ ఐటీకి ఎంపిక అవుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థితోపాటు తల్లిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ ఏఎంఓ జి.లక్ష్మీనారాయణ, జీసీడీఓ నీరజ తదితరులు పాల్గొన్నారు.



సరుబుజ్జిలి: సూర్యప్రభను అభినందిస్తున్న ఎంఈఓ శ్రీనివాసరావు

రొట్టవలసలో..

సరుబుజ్జిలి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించారని ఎంఈఓ కె.శ్రీనివాసరావు అన్నారు. పదో తరగతి ఫలితాల్లో రొట్టవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గొంటి సూర్యప్రభ 587 మార్కులు సాధించిందన్నారు. విద్యార్థినిని గురువారం ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు ఉపేంద్ర, రామకృష్ణ, సీఆర్‌ఎంటీ రామినాయుడు పాల్గొన్నారు.

తప్పుడు మస్తర్లు వేస్తే చర్యలు

కొత్తూరు: తప్పుడు మస్తర్లు వేస్తే ఉపాధి మేట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవని ఎంపీడీఓ త్రివిక్రమరావు తెలిపారు. మండలంలోని రాయల పంచాయతీ పరిధిలోని పలు గిరిజన గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. రోజుకు రూ.300 వేతనం వచ్చేలా పనులు చేయాలని గిరిజనులకు సూచించారు. పనుల్లో నాణ్యత పాటించాలన్నారు. పనులు వద్ద తాగు నీరు, టెంట్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున వేతనదారులు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేయాలన్నారు.

మలేరియాపై అప్రమత్తం



ఆమదాలవలస రూరల్: మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

ఆమదాలవలస రూరల్: మలేరియా వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యాధికారి కె.మీనాకుమారి అన్నారు. మండలంలో శ్రీనివాసాచార్యులపేట, అక్కులపేట గ్రామాల్లో అక్కులపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని సూచించారు. దోమల ఉధృతిని నివారించేందుకు తీసుకోవాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇంటి ముందు మురుగు నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది మలేరియా రావడానికి అవకాశం ఉంటుందని, పరిసరాలను సుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ర్యాలీలో ఈఓ జనార్దనరావు, సూపర్‌వైజర్లు కె.రమణమూర్తి, భానుచందర్, ఏఎన్‌ఎం ధనలక్ష్మి, సుశీల, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఎల్.ఎన్.పేట మండలంలో..

ఎల్.ఎన్.పేట: దోమల నివారణ చర్యలను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని మండలంలోని లక్ష్మీనర్సుపేట, తురకపేట ప్రభుత్వ ఆస్పత్రుల వైద్యులు ప్రియాంక, లక్ష్మీదీప్, నీతూ అన్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా దోమల నివారణపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఇళ్లల్లో వ్యర్థాలు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వైద్య సిబ్బంది జి జగన్నాథరావు, విఠల్‌రావు పాల్గొన్నారు.

కొలతల మేరకు పనిచేయాలి



ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న ఏపీడీ రాధ

హిరమండలం: కొలతల ప్రకారం పనులు చేస్తే రోజువారీ వేతనం రూ.300 గిట్టుబాటు అవుతుందని ఉపాధి హామీ ఏపీడీ రాధ అన్నారు. హిరమండలంలో జరుగుతున్న ఉపాధి పనులను గురువారం పరిశీలించారు. ఎండల కారణంగా వడదెబ్బ బారినపడకుండా ప్రతిఒక్కరూ జాగ్రత్త వహించాలని సూచించారు. ఎండ తీవ్రత తక్కువ ఉన్న సమయంలో పనిచేసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోవాలన్నారు. ఏపీఓ ఎ.శ్రీనివాసరావు, ఉపాధి సిబ్బంది ఉన్నారు.